447) మాళవి

ప॥ అరుదరుదు నీమహి మతిమానుషము చూడ। పురుషోత్తమనుదివ్యపురజగన్నాథా॥

చ॥ పసులగాచే దేడ బ్రహ్మ నుతియించు టేడ। సిసువౌటేడ నాలుగుచేతు లేడ।
కొసరి వేలనే యేడ కొండగొడగెత్తు టేడ। వసమా నిన్ను బొగడ వరజగన్నాథా॥

చ॥ జనవేష మేడ పారిజాతము దెచ్చిన దేడ। తనివెన్నముచ్చిమేడ దైవికమేడ।
పని బండిబోయిడేడ బాణుని నరకు టేడ। విన గత నీమహిమ విష్ణు జగన్నాథా॥

చ॥ కమ్మి రోల గట్టు టేడ గరుడవాహన మేడ। దొమ్మి భద్రసుభద్రులతో బుట్టు వేడ।